క్లుప్తంగా

ఎల్‌ఓసీ అందజేత



ఎల్‌ఓసీ అందిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

చిలప్‌చెడ్(నర్సాపూర్): నిరుపేదలకు సీఎంఆర్ ఎఫ్ ఒక వరంలా మారిందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని అజ్జమర్రి గ్రామానికి చెందిన శేఖయ్యకు చికిత్స కోసం ఎమ్మెల్యే రూ.3 లక్షల ఎల్‌ఓసీ అందించాడు. కార్యక్రమంలో అజ్జమర్రి సర్పంచ్ పరశురాంరెడ్డి, ఎంపీటీసీ మల్లయ్య, ఉప సర్పంచ్ పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం చెల్లించండి

మెదక్ మున్సిపాలిటీ: మున్సిపల్ వర్కర్స్‌కు ఆంధ్రలో మాదిరిగా కనీస వేతనం రూ.21వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజ్ అన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మెదక్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ మల్లయ్య, రాజు, వేంకటేష్ పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

టేక్మాల్(మెదక్): మండలంలోని కాద్లూర్‌తండాలో సర్పంచ్ నేనావత్ జ్యోతిబన్సిలాల్ ఆధ్వర్యంలో మంగళవారం సీసీరోడ్డు పనులను పీఆర్‌డీఈ శ్రీనివాస్ ప్రారంభించారు. ఇందులో పంచాయతీ కార్యదర్శి కీర్తిరెడ్డి, నాయకులు చింతరవి, భాస్కర్, సిద్దయ్య, రాజేందర్, యాదయ్య, వసంత్, చంద్రశేఖర్, వినోద్, రమేశ్, హరిసింగ్, శ్రీహరి పాల్గొన్నారు.

నిధులు మంజూరు

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండలంలోని బొమ్మారం గ్రామ శివారులోని గురునాతకుంటకు ఇటీవల బుంగ పడింది. ఈ విషయం తెలుసుకున్న ఇరిగేషన్ ఎస్ఈ యేసయ్య, ఈఈ శ్రీనివాస్‌రావుతో కలిసి మంగళవారం కుంటను పరిశీలించారు. మరమ్మతులకు రూ.4.80లక్షలు మంజూరయ్యాయని, వాటితో చేపట్టే పనుల వివరాలను సంబంధిత సిబ్బందికి సూచించారు. ఎస్ఈ వెంట డీఈ రాజేందర్, ఏఈ కవిత, సర్పంచ్ శంకర్, బీఆర్ఎస్ నాయకులు స్టేషన్ శ్రీను ఉన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



రామాయంపేట(మెదక్): పట్టణంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 20 మందిని మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమాదేవి, ఎంఈఓ నీలకంఠం, తహసీల్దార్ రజని, ఏఎంసీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి, కౌన్సిలర్లు, పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని సలాబత్‌పూర్‌లో మంగళవారం పటాన్‌చెరువు ధ్రువ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసి గ్రామస్తులకు వైద్యచికిత్సలు చేశారు. ఆస్పత్రి మేనేజర్ కిశోర్‌రాజ్ ఆధ్వర్యంలో వైద్యులు సంతోష్, రమేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైద్యశిబిరానికి వచ్చిన 216 మంది రోగులకు చికిత్సలు నిర్వహించారు. సర్పంచ్ రజితసాయిరెడ్డి, నాయకులు పెద్దసాయిరెడ్డి, మనోహర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన బగలాముఖి శక్తిపీఠంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుడు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ అమ్మవారికి అభిషేకం, విశేష పూజలు చేశారు. వివిధ ప్రాంతాల భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. గూడూర్ గ్రామంలో గురుపీఠం బాలాలయంలో వేద పారాయణం నిర్వహించారు.

నేడు మండల సమావేశం

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రం చిలప్‌చెడ్ ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ వినోదరెడ్డి, ఎంపీడీఓ శశిప్రభ తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఈ సమావేశానికి మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

పెద్దశంకరంపేట(మెదక్): ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ప్రవేశానికి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ విఠల్‌నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్‌లో చేరే అభ్యర్థులు ఈ నెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

అధికారుల పనితీరు సరిగ్గా లేదు

- మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల ఆగ్రహం
- విధులు సక్రమంగా నిర్వర్తించకుంటే చర్యలు: ఎంపీపీ యమున



మాట్లాడుతున్న ఎంపీపీ యమున

హవేళీఘనపూర్(మెదక్): మండలంలోని ఆయా గ్రామాల్లో విద్యుత్, ఇరిగేషన్ అధికారులు సరిగ్గా పని చేయకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని మండల సమావేశంలో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మెదక్ ఎంపీపీ యమున అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు మాట్లాడుతూ... విద్యుత్ అధికారుల పనితీరు సరిగ్గా లేకపోవడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో తామే స్వయంగా చేసుకోవాల్సి వస్తుందన్నారు. ఎంపీటీసీ ప్రభాకర్ మాట్లాడుతూ.. ఖాజిపల్లి గ్రామంలో విద్యుత్ అధికారులు లేకపోవడం వల్ల కనెక్షన్లు తెలియక వీధి దీపాలను తొలగించాల్సి వచ్చిందన్నారు. అధికారులపై చర్యలు తీసుకోవాలని సభ్యులు డిమాండ్ చేశారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏ వ్యవస్థను తొలగించడం ద్వారా గ్రామాల్లో ఉన్న చెరువు, కుంటలను నిర్వహణ కుంటుపడిందన్నారు. ఇరిగేషన్ జేఏఈ శ్రీహరి మాట్లాడుతూ.. త్వరలోనే వీఆర్ఏలను తమ శాఖలోకి బదలాయిస్తారని, వారు పూర్తిస్థాయిలో హాజరైన తర్వాత ఆయా గ్రామాలకు విధులను నిర్వహించి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీనిచ్చారు. వైస్ ఎంపీపీ ఆంజనేయులు మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రుణమాఫీపై సరైన సమాచారం వ్యవసాయ అధికారులు అందించాలన్నారు. రైతులకు సంబంధించిన అప్పులను పెన్షన్, రైతుబంధు, రైతుబీమా డబ్బులను బ్యాంకు అధికారులు ఇవ్వడం లేదని, కట్ చేసుకోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ.. అధికారులు సరిగ్గా విధులు నిర్వర్తించకపోవడంతో ప్రజాప్రతినిధులు గ్రామాల్లో సమాధానం చెప్పలేక వారే చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. అధికారులు ఎవరైనా ప్రజాప్రతినిధులకు సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలం పాం ఆయిల్ సాగుకు ఎంపిక అయిందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కోరారు. ఈ సమావేశంలో మెదక్ పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ అంజాగౌడ్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ప్రశాంత్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పరిస్థితులకు అనుగుణంగా పంటలు వేయండి

ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సరిత



రైతులతో మాట్లాడుతున్న శాస్త్రవేత్త సరిత

చిలప్‌చెడ్(నర్సాపూర్): రైతులు ఒకే విధమైన పంటలు కాకుండా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పంటలసాగు చేస్తే అధిక దిగుబడి సాధించవచ్చని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సంగుపేట సరిత అన్నారు. మండలంలోని గౌతాపూర్ గ్రామంలో ఆమె ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థులతో కలసి గ్రామంలోని వనరుల గురించి చార్టులు, పోస్టర్‌లు వేసి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అధిక వర్షాలతో పంటలకు చీడపీడలు సోకకుండా, పంటలకు ఎలాంటి రసాయనాలు, ఎరువులు ఎంత మోతాదులో వాడాలో తగు సూచనలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వరూప, కార్యదర్శి దుర్గ, అగ్రికల్చర్ విద్యార్థులు సిద్ధార్థ, హరీశ్, విద్యాసాగర్, హరీశ్‌యాదవ్, సత్యనారాయణ, నాయకులు విఠల్, భీమయ్య, వెంకట్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ ఎక్స్‌ప్రెస్ స్టాప్ ఏర్పాటు చేయాలి

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కోరిన బీజేపీ నాయకులు



కేంద్ర మంత్రికి వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు

మనోహరాబాద్(తూప్రాన్): మనోహరాబాద్ రైల్వే స్టేషన్ మీదుగా వెళ్లే ప్రతీ ఎక్స్‌ప్రెస్ రైల్‌ను స్టేషన్‌లో స్టాప్ ఉండేలా చర్యలు చేపట్టాలని కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని మండల బీజేపీ నాయకులు కోరారు. మంగళవారం ఈ సందరభంగా కేంద్ర మంత్రిని హైదరాబాద్‌లో వారు కలిసి వినతిపత్రం అందజేశారు. మనోహరాబాద్ మండలం నగరానికి దగ్గరగా ఉండటం, పరిశ్రమల వాడ కావడంతో ప్రయాణికులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారని వారి కోసం ఏర్పాటు చేయాలన్నారు. తిరుపతికి వెళ్లే రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌తో పాటు అన్ని ఎక్స్‌ప్రెస్‌లు ఆపేలా చూడాలని కోరగా, మంత్రి హామీనిచ్చినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మెదక్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్, బీజేవైఎం మండలాధ్యక్షుడు బాలకృష్ణ, తదితరులున్నారు.

గ్రామాల్లో స్వచ్ఛతపై అవగాహన



మాట్లాడుతున్న కమిషనర్ వెంకట్‌గోపాల్

నర్సాపూర్: పట్టణంలో ప్రజలకు స్వచ్ఛభారత్ మిషన్ 2.0 (స్వచ్ఛతాహి సేవ) కార్యక్రమంపై అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ సిబ్బందికి సూచించారు. మంగళవారం సాయంత్రం కార్యాలయంలో ఆయన సిబ్బందితో మాట్లాడుతూ.. పట్టణంలో ఈనెల 15 నుంచి వచ్చే నెల 2 వరకు పర్యటిస్తూ స్వయం సహాయక సంఘాల సభ్యులను గ్రూపులుగా సమావేశ పర్చి తడి, పొడి, హానికరమైన చెత్తపై అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఇంటింటికీ తిరిగి భగీరథ నల్లాలను సర్వే చేయాలని సూచించారు. మేనేజర్ మధుసూదన్ పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): స్వచ్ఛతాహి సేవా పక్షోత్సవాలు జయప్రదం చేయాలని ఎంపీడీఓ శశిప్రభ అన్నారు. మండల కేంద్రం చిలప్‌చెడ్ ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శశిప్రభ మాట్లాడుతూ.. గ్రామాల్లో స్వచ్ఛత కార్యకలాపాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈసీ భగవాన్‌రెడ్డి పాల్గొన్నారు.

తూప్రాన్: గ్రామాల్లో ఈ నెల 15 నుంచి అక్టోబరు వరకు నిర్వహించే స్వచ్ఛతపై బీఏఎస్ఐఎల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీఓ రమేశ్, పంచాయతీ కార్యదర్శులు, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు కేవీకేలో దేశి డీలర్ల శిక్షణ ప్రారంభం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి వద్ద డాక్టర్ రామానాయుడు ఏకలవ్య గ్రామీణ వికాస ఫౌండేషన్ కేవీకేలో (దేశి)డీఏఈఎస్ఐ (డిప్లమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్)కు మూడవ విడత శిక్షణను బుధవారం ప్రారంభించనున్నట్లు దేశి డీలర్స్ శిక్షణ ప్రోగ్రాం ఫెసిలిటేటర్ అమరేష్ కుమార్, కేవీకే శాస్త్రవేత్త శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ప్రారంభించనుండగా డీఏఓ గోవింద్, కేవీకే చైర్మన్ వినోద్‌రావ్ పాల్గొంటారని చెప్పారు.

పీసీసీ అధికార ప్రతినిధిగా రామచందర్‌గౌడ్

రామాయంపేట(మెదక్): పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా రామాయంపేటకు చెందిన పల్లె రామచందర్‌గౌడ్ నియమితులైనారు. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఉత్తర్వులు జారీచేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి మంగళవారం రామచందర్‌గౌడ్‌కు ఉత్తర్వులకు సంబంధించి నియామక పత్రం అందజేశారు. తన ఎంపికకు సహకరించిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, తదితరులకు రామచందర్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని ఆయన హామీఇచ్చారు.

దేవాలయ నిర్మాణానికి భూమిపూజ

చేగుంట(తూప్రాన్): మండలంలోని చిన్నశివునూర్ గ్రామంలో వీర హనుమాన్ ఆలయ నిర్మాణానికి సర్పంచ్ అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం పూజలను నిర్వహించారు. ఉపసర్పంచ్ స్వామి, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించండి

ఎంపీపీ చింత స్వప్న



మాట్లాడుతున్న ఎంపీపీ స్వప్న

టేక్మాల్(మెదక్): ఓటర్ నమోదుపై బీఎల్ఓలుగా విధులు నిర్వర్తిస్తున్న అంగన్‌వాడీ టీచర్‌లు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని ఎంపీపీ చింత స్వప్న తెలిపారు. మంగళవారం మండల కేంద్రం టేక్మాల్ ఎంపీపీ కార్యాలయంలో బీఎల్‌ఓలకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటుహక్కును నమోదు చేయాలన్నారు. నూతన కార్డులు గానీ, మార్పు చేర్పులపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమాలను గురించి ప్రజాప్రతినిధులకు తెలియజేయాలన్నారు. చిన్నారులకు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. కిషోర బాలికలకు రక్తహీనత లేకుండా అవగాహన కల్పించారు. విధులపై నిర్లక్ష్యం వహించకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు పనులు చేయాలన్నారు. ఇందులో తహసీల్దార్ మల్లయ్య, ఎంపీడీఓ భారతి, ఆర్ఐ సాయిశ్రీకాంత్, ఐసీడీఎస్ సూపర్ వైజర్‌లు భారతి, భాగ్యమ్మ తదితరులు ఉన్నారు.

సభకు భారీగా జనాన్ని తరలించండి

మెదక్: ఈనెల 17న రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో జరగబోయే సోనియాగాంధీ భారీ బహిరంగ సభకు జిల్లాలోని అన్ని గ్రామాల నుంచి జనాన్ని పెద్ద ఎత్తున తరలించాలని డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో మాట్లాడారు. కార్యక్రమంలో మామిళ్ల ఆంజనేయులు, ప్రభాకర్‌రెడ్డి, మల్లప్ప, నరసింహాగౌడ్, గోవింద్ నాయక్, ఆంజనేయులు, శ్రీనివాస్, శంసుందర్, పల్లె రాంచందర్ గౌడ్, మహేందర్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, విజయ్, యాదగిరి, నజీర్, ఇతరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యదర్శిగా రామ్‌చందర్

చిన్నశంకరంపేట(మెదక్): కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా మండలంలోని కొర్విపల్లి గ్రామానికి చెందిన రామ్‌చందర్ నియామకమయ్యారు. ఈ మేరకు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్దన్ నియామకపు ఉత్తర్వులు జారీ చేయగా, నియామక పత్రం పీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ అందించారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పనిచేసిన రామ్‌చందర్‌ను జిల్లా కార్యదర్శిగా నియమించడంతో పాటు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మడూర్ గ్రామానికి చెందిన కాడిగల్ల మల్లేశంను నియామకం చేశారు. వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ ప్రసాద్‌గౌడ్ ఉన్నారు.

అమ్మవార్లకు ఘనంగా బోనాలు



బోనాలతో గిరిజన మహిళలు

కౌడిపల్లి(నర్సాపూర్): శ్రావణ మాసం చివరి మంగళవారం సందర్భంగా మండలంలోని కొత్తచెరువు తండాలో గిరిజన మహిళలు బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. ఉపవాస దీక్ష చేపట్టిన మహిళలు ప్రతీ మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా తండాలోని జగబాంబ దేవి, సేవాలాల్ మహారాజ్ ఆలయంలో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆలయ అర్చకులు కాట్రోత్ కిషన్, లునవాత్ కిషన్ పూజలు చేసి బోగ్ బండార్ సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మదూద్యానాయక్, మాజీ సర్పంచ్ ధర్మనాయక్, నాయకులు దూద్య, దశరథ్, శంకర్, రాజు, గోపాల్, కోమిటియానాయక్ పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని బిక్యా పంచాయతీ పరిధిలోని నాను తండాలో కొలువైన పెద్దమ్మ తల్లికి, సేవలాల్ మహారాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుమలత, రవికుమార్ రాథోడ్ నాయక్, కిషన్ నాయక్, రాంచెందర్‌నాయక్, బుచ్చనాయక్, శ్రీనివాస్, రెడ్యా నాయక్, లక్ష్మణ్‌నాయక్, గోవింద్ నాయక్, మోహన్‌నాయక్ ఉన్నారు.

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలోని మహంకాళి అమ్మవారికి మంగళవారం బోనాలను సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జెడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, ఎంపీటీసీవెంకటలక్ష్మి, నిర్వాహకులు పవన్, సత్యం, రవి, స్వామి వార్డు మెంబర్లు పాల్గొన్నారు.


ఆర్టిజన్‌లకు కన్వర్షన్ ఇవ్వాలి



దీక్ష చేస్తున్న ఆర్టిజన్‌లు

మెదక్ కలెక్టరేట్: విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్‌లను కన్వర్షన్‌గా మార్చాలని సీఐటీయూ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బసవరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మెదక్ విద్యుత్ ఎస్ఈ కార్యాలయం వద్ద రిలే దీక్ష నిర్వహించారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల అర్హతలను బట్టి జేఎల్ఎం, జూనియర్ అసిస్టెంట్, సబ్ ఇంజనీర్స్, ఓఎస్‌ఎల్‌గా కన్వర్షన్ ఇవ్వాలన్నారు. బిల్ కలెక్టర్, మీటర్ రీడర్స్, ఎస్పీఎంలకు జీఓ ప్రకారం వేతనాలు అందించాలని, ఈపీఎఫ్, జీపీఎఫ్ అమలు చేయాలన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 15న ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాకు తరలి రావాలని కోరారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రవీంద్ర ప్రసాద్, ఫాసి, శ్రీశైలం, రాజు నాయక్, బాలకృష్ణ, నాగరాజు, అశోక్, దశరథ్, శీను,సలీం, తదితరులు పాల్గొన్నారు.

సబ్ సెంటర్ తనిఖీ



వివరాలు తెలుసుకుంటున్న డా.మాధురి

వెల్దుర్తి (తూప్రాన్): మండలంలోని శేరీల గ్రామంలోని సబ్ సెంటర్‌ను జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.మాధురి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెంటర్‌లోని రికార్డు లను పరిశీలించారు. ఆమెతో సీహెచ్‌ఓ ప్రదీప్‌కుమార్, ఏఎస్ఎం స్రవంతి, ఆశవర్కర్ మంజుల, అంగన్‌వాడీ టీచర్ దేవలత తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీల సమ్మెతో మూతపడ్డ కేంద్రాలు

అంగన్‌వాడీలకు నాయకుల సంఘీభావం



నర్సాపూర్‌లో సమ్మె చేస్తున్న వారికి సంఘీభావం తెలుపుతున్న నాయకులు



రామాయంపేట దీక్షలో అంగన్‌వాడీలు

నర్సాపూర్: నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆయాలకు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మంగళవారం సంఘీభావం తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించాలన్న డిమాండ్లతో సోమవారం నుంచి అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు నిరవధిక సమ్మె చేస్తున్నారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, తెలంగాణ పీసీసీ డెలిగేట్ ఆంజనేయులుగౌడ్ తదితరులు సమ్మె శిబిరానికి చేరుకొని వారికి సంఘీభావం తెలిపారు. సమ్మెలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, అంగన్‌వాడీ సిబ్బంది జిల్లా అసోసియేషన్ కార్యదర్శి అన్నపూర్ణ, విజయ పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): మండలంలోని అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బాలమణి, అంగన్‌వాడీ టీచర్లు మంగ, దుర్గేశ్వరి, సునీత, రజిత, నాగలక్ష్మి, ఆయాలు జ్యోతి, సిద్ధవ్వ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అల్లాదుర్గం(మెదక్): మండలంలో 48 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా , ఇందులో మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఆరు ఉండగా, వీరు సమ్మెకు దూరంగా ఉన్నారు. మరో రెండు కేంద్రాల సిబ్బంది కొత్త వారు కావడంతో వారు సమ్మెలో పాల్గొనలేదు. 40 కేంద్రాల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సమ్మె చేపడుతున్నారు. దీంతో మండలంలో అంగన్‌వాడీ కేంద్రాలు మూతపడ్డాయి. కార్యక్రమంలో సంతోష, సైదాబేగం, భారతి, శివజ్యోతి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

తాళాలు పగులగొట్టిన అధికారులు

రామాయంపేట(మెదక్): తమ సమస్యల సాధన కోసం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు కేంద్రాలకు తాళాలు వేసి దీక్షలు నిర్వహిస్తుండగా, మరోవైపు ఐసీడీఎస్ అధికారులు తాళాలు పగులగొడుతూ కేంద్రాలు తెరుస్తున్నారు. ఐసీడీఎస్ అధికారులు రామాయంపేటతో పాటు మండలంలోని గ్రామాల్లోని పలు కేంద్రాల తాళాలు పగులగొట్టారు. ఆందోళనలో సంఘం జిల్లా కార్యదర్శి బాలమణి , సంఘం నాయకులు, టీచర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను చైల్డ్‌లైన్ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ పరిశీలించారు.

సంక్షిప్త వార్తలు

◆ **నేటి నుంచి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమం**

నర్సాపూర్: ఈనెల 13 నుంచి తమ కాలేజీలో ఇంటర్నేషనల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఏర్పాటు చేస్తున్నామని బీవీ రాజు ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ తెలిపారు. తమ కాలేజీలో ఈనెల 13 నుంచి 17 వరకు ఉంటుందని ఆయన చెప్పారు.

◆ **పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

శివ్వంపేట(నర్సాపూర్): సీజనల్ వ్యాధులు సోకకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సాయిసౌమ్య అన్నారు. మంగళవారం శివ్వంపేటలోని నివాస పరిసరాలను పరిశీలించి గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే వైద్యుని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఉన్నారు.

◆ **18 రోజుకు రిలే దీక్షలు**

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గం రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని, రెవెన్యూ డివిజన్ సాధన జేఏసీ ఆధ్వర్యంలో చిల్వెర ఐబీ చౌరస్తాలో చేపడుతున్న రిలే నిరహార దీక్షలు మంగళవారం 18 రోజుకు చేరుకున్నారు. ఈ దీక్షలో రవికుమార్, రాంచేందర్, గణపతి, బేతయ్య, అంజయ్య, రాములు, నర్సింలు, రమేశ్, రాధాకిషన్ పాల్గొన్నారు.

◆ **కరణం రాజకీయ వారసురాలిగా ఆదరించండి**

పాపన్నపేట(మెదక్): దివంగత మంత్రి కరణం రాంచందర్‌రావ్ రాజకీయ వారసురాలిగా తనను ఆదరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కరణం పరణిత అన్నారు. మంగళవారం ఏడుపాయల్లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి బీజేపీ తరపున పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు సోమశేఖర్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

◆ **పేదల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ**



కొల్చారం(నర్సాపూర్): కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి అని, ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను రాజిరెడ్డి పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వరిగుంతంలో పునర్నిర్మాణం చేపట్టిన హనుమాన్ ఆలయానికి రూ.51వేల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయల నిర్మాణాల్లో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండలాధ్యక్షుడు మల్లేశం గౌడ్, మండల ఉపాధ్యక్షుడు గోవర్దన్, మహేశ్వర్ రెడ్డి, నాయకులు శ్రీధర్, అక్రమ్, ఆగం గౌడ్, విఠల్‌గౌడ్, శంకర్ తదితరులు ఉన్నారు.

◆ **కాశీ విశ్వేశ్వరాలయంలోసప్తభజన**



టేక్మాల్(మెదక్): మండలంలోని దనూర కాశీ విశ్వేశ్వరాలయంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకుడు అంజయ్యస్వామి ఆధ్వర్యంలో మంగళవారం సప్తభజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. లోక కల్యాణార్థం శ్రావణమాస చివరి మూడు రోజులు ప్రతీ ఏడాది సప్తభజన కొనసాగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో సర్పంచ్ గౌతంరాజ్, గ్రామ పెద్దలు సత్యనారాయణ, నర్సింహరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శంకరప్ప, గురుమూర్తి పాల్గొన్నారు.

◆ **రిటైనర్ లాయర్స్ శిక్షణ**

మెదక్: రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద సూచనతో మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో రిటైనర్ లాయర్లకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీహెచ్. జితేందర్ రిటైనర్ లాయర్లకు పలు అంశాల్లో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైనర్ లాయర్లు నందు నాయక్, కిరణ్‌రాజ్, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.